


మార్నింగ్ వాకథాన్‌లో పాల్గొన్న ఎస్పీ జానకి షర్మిల


## ఆర్జీయూకేటీలో మార్నింగ్ వాకథాన్

బాసర ఆర్జీయూకేటీలో శనివారం మార్నింగ్ వాకథాన్ నిర్వహించారు. ఇందులో ఎస్పీ జానకి షర్మిల, ఇన్‌చార్జి వీసీ గోవర్ధన్ పాల్గొన్నారు. ట్రిపుల్ ఐటీని ఎస్పీ దత్తత తీసుకున్న నేపథ్యంలో శనివారం ఉదయం శాతవాహన గ్రౌండ్ నుంచి ఎకో పార్క్ వరకు మార్నింగ్ వాక్ నిర్వహించారు.

- బాసర, నవంబర్ 23

# కాంగ్రెస్‌కు మహా ఝలక్

**మహారాష్ట్రలో ఘోర పరాభవం పాలైన హస్తం**



- ఆదిలాబాద్ సరిహద్దు నియోజకవర్గాల్లో ఓటమి
- తెలంగాణ సీఎం, మంత్రులు ప్రచారం చేసినా దక్కని ఫలితం
- ఇష్టమొచ్చిన హామీలకు కరగని మరాఠా ఓటర్లు
- తెలుగు ప్రజలను ఆకట్టుకోవడంలో విఫలమైన లీడర్లు

### కాంగ్రెస్ హామీలు నమ్మలేదు..



కాంగ్రెస్ నాయకులు ఎన్ని హామీలు ఇచ్చినా ఇక్కడి ప్రజలు నమ్మలేదు. మహారాష్ట్రలో ఇప్పు డున్న కూటమి పాలన బాగుంది. ప్రజలకు మంచి సౌకర్యాలు అందుతున్నాయి. కాంగ్రెస్ వాళ్లు 11 నెలల్లో తెలంగాణలో చేసింది ఏం లేదు. మా దగ్గరికి వచ్చే రైతులు, ప్రజలు ఎంత బాధపడుతుంటారో కళ్లారా చూశాం. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో మా పాలన బాగుందని, ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేస్తున్నామని చెప్పిన మాటలు నమ్మలేదు.

- గేడాం మానిక్, హిరాపూర్, కిన్వట్ నియోజకవర్గం.

### తెలంగాణలో మోసం చేశారు..



అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను కాంగ్రెసోళ్లు మోసం చేశారు. గ్యారెం టీలు అమలు చేశామని, ఇచ్చిన హామీలు నిల బెట్టుకున్నామని అబద్ధాలు చెప్పారు. ఆ మాట లు మా దగ్గర ఎవరూ నమ్మలేదు. అందుకే కాంగ్రెస్ కూటమికి ఓట్లు వేయలేదు. నాం దేడ్ పార్లమెంట్ పరిధిలోని ఏ అసెం బ్లీలోనూ వాళ్లకు ఓట్లు వేయలేదు. గతంలో బంగారంగా ఉన్న తెలంగాణ ఇప్పుడు ఎన్నో ఇబ్బందులు పడు తుంది. అలాంటి రోజులు మా దగ్గర రావొద్దు.

- రాజు, బోకర్ నియోజకవర్గం.



మంచిర్యాల ప్రతినిధి/ఆదిలాబాద్, నవంబర్ 23(నమస్తే తెలంగాణ) : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాభవం చవి చూసింది. తెలంగాణలో అధికారంలోకి వచ్చాక చేసిందేమి లేకపోయినా.. ఆరు గ్యారెంటీలను అమలు చేశామని, 40 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు చెప్పిన మాటలకు మహారాష్ట్ర ఓటరు నమ్మ లేదు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో సరిహద్దు పంచుకుంటున్న మహారాష్ట్ర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు ఝలక్ ఇచ్చారు. అమలు సాధ్యం కాని హామీలిచ్చి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలో కూడా ఓట్లను కొల్లగొట్టాలని భావించింది. ఏఐసీసీ ఆదేశాలతో తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, పీసీసీ డెలిగేట్స్ అంతా కలిసి ప్రచారా నికి ఎగబడ్డారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ పోటీ పడ్డారు. నాందేడ్ లోక్‌సభకు జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్‌ను ఇన్‌చా ర్జిగా నియమించారు. కానీ.. తెలంగాణ కాంగ్రెస్ లీడర్ల హామీల్లోని ఆంతర్యాన్ని మరాఠాలు గుర్తించారు. కేసీఆర్ హయాంలో రైతు బంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంట్, ధాన్యం కొను గోళ్లు, ఎరువులు, విత్తనాల సరఫరా, ఇబ్బందుల్లేని వ్యవసాయ రంగాన్ని చూసిన మహారాష్ట్రవాసులు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇవేవి కనిపించకపోవడంతో ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన రీతిలో కర్రు కాల్చి వాత పెట్టారు. మంత్రులు పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు ప్రచారం చేసిన నిర్మల్ జిల్లా పొరుగున ఉన్న నియోజకవర్గాలైన బోకర్, నయాగాంలోనూ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు.

### హస్తం పార్టీకి గుణపాఠం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పక్కనున్న మహారాష్ట్ర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. (బీజేపీ, శివసేన, ఎన్‌సీపీ (అజిత్ పవార్)) పార్టీల కలయికతో ఏర్పడిన మహాయుతి సత్తా చాటింది. ఆదిలాబాద్ జిల్లా పక్కనున్న అర్ని, కిన్వట్, నిర్మల్ జిల్లా పక్కనున్న బోకర్, నయాగాం నియో జకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి పాలయ్యారు. ఈ నాలుగు నియో జకవర్గాల్లోనూ కాంగ్రెస్ పార్టీ రెండోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలతో కలిసి సరిహద్దు పంచుకుంటున్న అహేరి నియోజకవర్గంలో కాంగ్రెస్ మూడో స్థానంతో నిలిచింది. ఆసిఫా బాద్ పక్కనున్న చంద్రాపూర్ నియోజకవర్గంలోనూ హస్తం పార్టీకి ఓటమి తప్పలేదు. తెలంగాణకు పశ్చిమ దిక్కున మహారాష్ట్రలో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంగా ఉన్న నాందేడ్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ చిత్తుచిత్తుగా ఓడిపో యింది. ఇక్కడ రాహుల్‌గాంధీతోపాటు తెలంగాణ మంత్రులు, ఎంపీలు పెద్ద ఎత్తున ప్రచారం చేసిన ఆశించిన ఫలితం రాలేదు. ప్రధానంగా ఇక్కడ ఉండే తెలంగాణ ప్రజలు(తెలుగు మాట్లాడే వారు) కాంగ్రెస్ నాయకుల హామీలకు కరగలేదు. ఈ లోక్‌సభ సెగ్మెంట్ పరిధిలోని ఆరు అసెంబ్లీ సెగ్మెం ట్లలోనూ హస్తం పార్టీ ఖాత తెరవలేదంటే.. తెలంగాణ ప్రభావం ఈ ఎన్ని కలపై ఎంతగా పడిందో అర్థం చేసుకోవచ్చు.



బ్యాటింగ్ చేస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న

# గల్లీ నుంచి రంజీట్రోపి వరకు ఎదగాలి

**మాజీ మంత్రి జోగు రామన్న**

ఎదులాపురం, నవంబర్ 23 : గల్లీ నుంచి రంజీట్రోఫి వరకు క్రీడాకారులు ఎదగాలని బీఆర్‌ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్య క్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ క్రికెట్ లీగ్ సెషన్ 13 పోటీలను డైట్ మైదానంలో నిర్వహిస్తున్నారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. టాస్ వేసి పోటీ లను ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. తొలి మ్యాచ్ ఎలెవన్ స్టార్, టీఎంసీసీ జట్ల మధ్య జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన క్రీడాకారులు సాగర్, చిన్ని చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. వారి ఆత్మ కు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ.. 49 రోజులపాటు కొనసాగే పోటీల్లో 20జట్లు పాల్గొంటున్నాయన్నారు. ఇలాంటి వేదిక నుంచే పట్టణానికి చెందిన హిమతేజ హైదరాబాద్ క్రికెట్ క్లబ్ నుంచి రంజీట్రోఫికి ఆడుతున్నారని గుర్తు చేశారు. అదే విధంగా మంచి క్రీడాకారులైన సాగర్, చిన్నిలను కోల్పోవడం బాధకరమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ క్రీడాకారులు రాణించాలన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు మెట్టు ప్రహ్లాద్, సాజిదొద్దీన్, పరమేశ్వర్, పండ్ల శ్రీను, జగదీశ్, ఏసీఎల్ అధ్యక్షుడు అయ్యూబ్, సభ్యులు అఫ్సార్, అద్నాన్, శేఖర్, జమీర్, ఓం ప్రకాశ్ పాల్గొన్నారు.

# అతికిన మనసులు

**దాంపత్య జీవితంలో తడబడుతున్న జంటలకు 'భరోసా'**

- విడాకుల వరకు వచ్చిన 52 జంటలను కలిపిన భరోసా కేంద్రం
- రాష్ట్రంలో తొలిసారిగా నిర్మల్ కేంద్రం ప్రతిభ
- దంపతులకు అభినందనలు తెలిపిన నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల

### భరోసాను సద్వినియోగం చేసుకోండి..



మహిళల భద్రత, క్షేమం కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. మహిళలు, చిన్నారుల సౌకర్యార్థం ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో దీన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మహిళా ఎస్సైతోపాటు, కౌన్సిలర్, రిసెప్షనిస్ట్, ఏఎన్‌ఎం, సపోర్ట్ పర్సన్ మొత్తం ఐదుగురు మహిళలు విధులు నిర్వహిస్తూ 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు. చిన్న చిన్న మనస్పర్థలతో దంపతులు జీవితాలను చిన్నాభిన్నం చేసుకోవద్దని అన్నారు.

- జానకి షర్మిల, నిర్మల్ ఎస్పీ

### సమస్యను తట్టుకుని నిలబెట్టేలా చేశారు..

దాంపత్య జీవితంలో ఆటు పోట్లు సహజం సరైన అవగాహన లేక చిన్న చిన్న విషయాలకే మనస్పర్థలు రావడం సహజం ఇలాంటి తరుణంలో కుటుంబాన్ని లీడ్ చేస్తామా లేదా అన్న ఆత్మనూన్యత బావంలో పడిపోయా. అలాంటి తరుణంలో భరోస కేంద్రం మా కుటుంబాన్ని నిలబెట్టింది. కౌన్సిలింగ్ ఇచ్చి మాలో భరోసాను నింపారు. పోలీసులు అనగానే స్టేషన్లు, కేసులు, తగాదాలు అనే విషయాలు మాత్రమే గుర్తుకు వస్తున్నాయి. కాని జిల్లా ఎస్పీ జానకి షర్మిల మేడం భరోస కేంద్రాన్ని ఏర్పాటు చేసి విడిపోయే జంటలను కలపడం చాలా సంతోషకరం.

- సురేశ్-రమ్య, మామడ.








### విడాకుల వరకు వచ్చిన 52 జంటలను కలిపిన భరోసా కేంద్రం

నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం గడిచిన 7 నెలల్లో 176 జంటలకు భరోసా కేంద్రాన్ని సంప్రదించగా 52 జంటలకు కేంద్రం సభ్యులు దాంపత్య జీవితం, ఉమ్మడి కుటుంబం విలువలు, సమాజంలో గౌరవ మర్యాదలు, విడిపోవడం వల్ల జరిగే పరిణామాలు వసుదైక కుటుంబం తీరును వివరిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించడంతో 52 జంటలు తిరిగి సంతోషంగా దాంపత్య జీవితాన్ని గడుపుతున్నాయి. రాష్ట్రంలో అన్ని భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయగా.. నిర్మల్ జిల్లాలోని 176 జంటలకు కౌన్సెలింగ్ 52 మంది జంటలను కలిపి రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచింది. విడాకుల వరకు వచ్చిన జంటలను తిరిగి కుటుంబ జీవితాలను గడపడంతో సంతోషాలను పంచుకున్నారు.

నిర్మల్ అర్బన్, నవంబర్ 23 : దాంపత్య జీవితంలో ఆటుపోట్లు సహజం. కొందరు వాటిని తట్టుకుని ముందుకు సాగితే.. మరికొందరు వాటిని పరిష్కరించే మార్గాలను వెతుకక జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారు. అలాంటి వారి కోసం ప్రభుత్వం భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో దాంపత్య జీవితంలో తడబడుతున్న జంటలకు కౌన్సెలింగ్ ఇచ్చి విడాకుల వరకు వెళ్లిన దంపతుల కుటుంబాల్లో మనోధైర్యం, భరోసా నింపి వారిని వసుదైక కుటుంబాలుగా తీర్చిదిద్దారు. నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, భరోసా కేంద్రం నిర్వాహకులు. ఫిబ్రవరి 18, 2024న నిర్మల్ జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో భరోసా కేంద్రం ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన సదస్సులు నిర్వహిస్తు ప్రజలకు మేమున్నామని మనో ధైర్యాన్ని నింపుతున్నారు.




కలిసిన జంటలతో నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, పోలీసులు

# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

**బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బజార్‌హత్నూర్, నవంబర్ 23 : మారుమూల గ్రామల అభివృద్ధే ధ్యేయమని, ప్రజా సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నా రు. శనివారం చినిమియాతండా గ్రామంలో కార్యకర్తల తో కలిసి ఆయన పర్యటించారు. ముందుగా గ్రామస్తులు మేళతాళాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వా డలు తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోని మిషన్ భగీరథ నీరు వచ్చాకే కడుపునిండా నీటిని తాగుతున్నామని, కంటి నిండా నిద్ర పోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.

### బీటీ రోడ్డుతో మళ్లీ వస్తా..

గ్రామంలోని ప్రధాన సమస్య అయిన రోడ్డు వసతి లేకపో వడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేను మాటల ఎమ్మెల్యేను కాదని, అధికారంలో ఉన్న ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి బీటీ రోడ్డుతోనే మళ్లీ గ్రామానికి తిరిగి వస్తానని గ్రామస్తులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్ రాజారాం, నాయకులు చిల్కురి భూమయ్య, చట్ల గజ్జయ్య, డుబ్బుల చంద్రశేఖర్, సకేశ్, కుర్మె లక్ష్మణ్, జనార్దన్, అజయ్, చైతన్య, సాయన్న, రాము, కైలాశ్ పాల్గొన్నారు.



సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

# వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- కలెక్టర్ అభిలాష అభినవ్
- ఎస్‌వో, ఎంపీడీవోకు షోకాజ్ నోటీసులు జారీ

నిర్మల్ అర్బన్, నవంబర్ 23 : కేజీబీవీ విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలె క్టర్ అభిలాష అభివన్ అధికారులకు హెచ్చరించారు. మామడ మండలంలోని కేజీబీవీ పాఠశాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి శనివారం ఆమె సందర్శించారు. ముందుగా తరగతి గదులు, వంట గది, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరి శీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేజీబీవీ ప్రత్యేక అధికారి(ఎస్‌వో) జ్యోతి, ఎంపీడీవో సుశీల్‌రెడ్డిలకు కలెక్టర్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఆమె వెంట డీఈవో రామా రావు, సెక్టోరియల్ అధికారి సలోమి కరుణ పాల్గొన్నారు.



వంట నిర్వహకులు, సెక్టోరియల్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభివన్